నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
4 అక్టోబర్ 2023
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# జాతీయ సంస్థలో మాస్టర్స్

**జాతీయస్థాయిలో పేరుగాంచిన పలు విద్యాసంస్థల్లో మాస్టర్స్ (పోస్టు గ్రాడ్యుయేషన్) కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏటా నిర్వహించే జామ్ ప్రకటన విడుదలైంది. ఈ పరీక్షలో వచ్చిన స్కోర్ ఆధారంగా ఐఐటీలు, ఐఐఎస్సీ, ఎన్ఐటీల్లో మాస్టర్స్, ఎమ్మెస్సీ -పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలను ఈ టెస్ట్ ద్వారా కల్పిస్తారు. జామ్-2024 నోటిఫికేషన్ వివరాలు సంక్షిప్తంగా...**

## జామ్-2024

### జామ్

- జాయింట్ అడ్మిషన్ టెస్ట్. ఈ పరీక్షను ఐఐటీల్లో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తారు. ఈ పరీక్షను 2004-05 నుంచి ఐఐటీలు జామ్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ టెస్ట్ ద్వారా ఎమ్మెస్సీ (రెండేండ్లు), ఎమ్మెస్సీ (టెక్), ఎంఎస్ (రీసెర్చ్), ఎమ్మెస్సీ-ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ, జాయింట్ ఎమ్మెస్సీ-పీహెచ్‌డీ, ఎమ్మెస్సీ-పీహెచ్‌డీ ఇతర పోస్ట్-బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాలు కల్పిస్తారు.
- యూజీ లెవల్ సైన్స్ ఎడ్యుకేషన్‌కు జామ్ బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తారు.
- **సీట్ల సంఖ్య:** ఐఐటీల్లో సుమారు 3000 సీట్లు ఉన్నాయి. వీటితోపాటు ఎన్ఐటీలు, ఐసర్, ఐఐఎస్ఈఈటీ తదితర సంస్థల్లో సుమారు 2000 వరకు సీట్లు ఉన్నాయి.
- దేశవ్యాప్తంగా 100 పట్టణాల్లో పరీక్ష నిర్వహించనున్నారు.

### ప్రవేశాలు కల్పించే సంస్థలు

- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)- భిలాయ్, భువనేశ్వర్, బాంబే, ఢిల్లీ, ధన్‌బాద్, గాంధీ నగర్, గువాహటి, హైదరాబాద్, ఇండోర్, జమ్మూ, జోధ్‌పూర్, కాన్పూర్, ఖరగ్‌పూర్, మద్రాస్, మండి, పాలక్కడ్, పట్నా, రూర్కీ, రోపర్, తిరుపతి, వారణాసి. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్.

**నోట్:** పై విద్యా సంస్థలతో పాటు నిట్, శిబ్‌పూర్‌లోని ఐఐఈఎస్‌టీ, పంజాబ్‌లోని ఎస్ఎల్ఐఈటీ, ఐఐఎస్ఈఆర్ (ఐసర్)లు జామ్ స్కోర్ ఆధారంగా ఎమ్మెస్సీ/ఎమ్మెస్సీ (టెక్) ప్రవేశాలు కల్పిస్తాయి. దీని కోసం సీసీఎంఎన్ ద్వారా కామన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.

**నోట్:** జామ్ -2024ను ఐఐటీ మద్రాస్ నిర్వహిస్తుంది.



### టెస్ట్ పేపర్లు

- ఏడు సబ్జెక్టుల్లో దీన్ని నిర్వహించనున్నారు. వీటిని టెస్ట్ పేపర్లుగా పిలుస్తారు. బయోటెక్నాలజీ (బీటీ), కెమిస్ట్రీ (సీవై), ఎకనామిక్స్ (ఈఎన్), జియాలజీ (జీజీ), మ్యాథమెటిక్స్ (ఎంఏ), మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్ (ఎంఎస్), ఫిజిక్స్ (పీహెచ్).

### పరీక్ష విధానం

- జామ్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. ఆన్‌లైన్ పద్ధతిలో దీన్ని నిర్వహిస్తారు.
- పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. దీనిలో మల్టిపుల్ చాయిస్ (ఎంసీక్యూ), మల్టిపుల్ సెలక్ట్ (ఎంఎస్‌క్యూ), న్యూమరికల్ ఆన్సర్ టైప్ ప్రశ్నలు ఇస్తారు.
- పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు
- మొత్తం 60 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులకు పరీక్ష ఉంటుంది
- అభ్యర్థులు ఒకటి లేదా రెండు టెస్ట్ పేపర్లను రాసుకోవచ్చు
- అయితే అవి పరీక్ష షెడ్యూల్‌లో అనుమతించిన విధంగా ఎంపిక చేసుకోవాలి.
- **రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం

### ఎవరు రాయవచ్చు ?

- గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీలో కనీసం 55 శాతం మార్కులు లేదా తత్సమానమైన సీజీపీఏ వచ్చి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీలకు 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు రాయనున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు
- **వయస్సు:** ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు.

### ముఖ్యతేదీలు

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** అక్టోబర్ 13
**అడ్మిట్ కార్డులు:** 2024, జనవరి 8 నుంచి అందుబాటులో ఉంటాయి
**పరీక్షతేదీ:** 2024 ఫిబ్రవరి 11
**ఫలితాల వెల్లడి:** 2024, మార్చి 22
**వెబ్‌సైట్:** https://jam.iitm.ac.in

### పూర్తి వివరాల కోసం

**కాంటాక్ట్ నంబర్:** (044) 2257 8200
**ఈ-మెయిల్ ఐడీ:** jam@iitm.ac.in
**చిరునామా**
The Chairperson, JAM 2024
GATE - JAM Office,
IIT Madras, Chennai,
Tamil Nadu - 600036.

కేశవపంతుల వేంకటేశ్వర శర్మ